లాటరీ క్రేజీ! ★

రచన:
"గంజన్మోరా"

రోజూ చిర్రుబుర్రు లాడుతూ ఇల్లుచేరే ఆనంద రావు ముఖం-ఈ రోజు హండ్రెడ్ కాండిల్స్ మిల్క్ బల్బులా వెలుగుతూ రావడం తలుపు తీసిన గృహలక్ష్మి కంటపడింది.

'ఎప్పుడూ అట్ల పెనంలా చిటపటలాడే అయ్యవారి (శ్రీవారి) మొగాన పూలలా వేగిన ఈ చిరునవ్వుల పేలాల కారణ మేమిటబ్బా-అని ఆలోచనతో వంట ఇల్లు చేరింది లక్ష్మి. భార్య వెనుకనే వెళ్ళాడు ఆనందరావు.

ఏమిటండీ! ఉత్త చేతులతోనే వచ్చారు. బజారు కెళ్ళలేదా? ఇంట్లో అన్నీ నిండుకున్నాయని, నిన్నట్నుండి చెపుతున్నాను. అవునూ బజారునుండి వచ్చేటప్పుడు బాబుగాడ్కి పాల డబ్బా తెమ్మని చెప్పానే. అప్పుగా డబ్బు అప్పారావుగార్నడిగి తీసుకొస్తానన్నారే! ఇవ్వలేదా? నా కంఠశోషేగాని, బెల్లంకొట్టిన రాయల్లే— మాట్లాడరేమిటండీ... మిమ్మల్నే! ఏకబిగిన, బట్టీ పట్టిన పద్యం బడిపంతులుకు ఒప్పజెపే పిల్లవాడిలా, భర్తకు విన్నవించింది—

'చెవిక్రింద జోరీగలా నీ గొడవ నీదేగాని, నన్నేమన్నా మాట్లాడనిస్తేగా, సమాధానం చెప్పడానికి' అలవాటయిన ఆనందరావు ఉవాచ.

'నిజమే లేండి. చెవిక్రింద జోరీగల్లే నేనీ మాత్రం గొంతుచించుక అరుస్తుండబట్టే యీ సంసారం యిలా సాగుతుంది. స్వయంగా మీ యింటట మీరే, ఈ సంసారానికి ఏమేమి కావాలో ఎప్పటికప్పుడు తెలుసుకొని, తెచ్చి పడేస్తే నేనీ కంఠశోష పడాల్సిన కర్మెందు కొస్తుందండీ! మీరీ మాత్రం ఆలోచించరే మండీ! ఎదురింటి మాష్టార్ని చూడండి, ప్రతి నెలజీతం రావడంతోటే, నెలకు సరిపడే విచ్చాల్నొక్కసారే తెచ్చి పడేస్తారుట. దుకాణంలో అప్పయినా చేసి, నెల విచ్చల్ని తెచ్చి పడేయమని ప్రతినెలా చెపుతున్నానేగాని మీరు తీర్చ్యే పెడితేగా!' లక్ష్మి తన ఆవేదనంతా భర్త ముందు వెళ్ళబోసుకున్నది.

ప్రతి నెలా చివరి వారంలో ఇది లక్ష్మి, భర్తకు వినిపించే శ్రవణపురాణం. దుకాణంలో అప్పుచేయడమంటే ఆనందరావు కిష్టముండదు. అప్పిస్తే ఏనుగునైనా కట్టేసుకోవాలనే బుద్ధి పుడుతుందేమోనని అతని భయం. ఒకటి రెండుసార్లు ఈ విషయమే భార్యతో అంటే, 'అదంతా మీ అర్థంలేని భయ' మంటుండేది. అయినా ఆనందరావు 'ఆత్మబుద్ధిః సుఖంచైవా పరబుద్ధిః వినాశకః' అని భావించే మనిషి కావడంతో తన స్వవిషయాల్లో ఇతరుల సలహాల్ని అంతగా పాటిస్తుండేవాడు కాదు—

'పిలుస్తుంటే పలకరేం... ఊలుకూ పలుకూ లేకుండా ఊహల్లో తేలిపోతున్నారా ఏమిటి?' ప్రతిమలా నిల్చున్న ఆనందరావును, తరగబోతున్న వంకాయలతో తట్టి-మందస్మిత వదనంతో మాటాడింది లక్ష్మి. లక్ష్మి కదలింపుతో స్వాప్నికావస్థనుండి జాగ్రత్తకు జారుకున్నాడు ఆనందరావు.

'మనకు మంచి రోజులు కాబోతున్నాయి లక్ష్మి. మన దరిద్రం తీరిపోయే దినం దగ్గర్లోనే వున్నదట.' సినిమా ఫక్కీలో ఆనందరావు నోటినుండి వెలువడినవి.

'అయ్యోరామా! పగటికలల్లోనలె పలవరిస్తున్నారేమిటి, సినిమా డైలాగులు వినిపిస్తున్నారు ఈ చక్కనైన మాట లే సినిమాలో వండి' లక్ష్మి పెదవిమీద మృదుమధుర మందహాసం చిందులేసింది.

'పలవరింతలూ, డైలాగులూ కాదు లక్ష్మీ. నా చేతిలోని ఈ అదృష్టరేఖే చెపుతుందట. మూడు నెలల్లో లక్షాధికారినయ్యే జాతకముందని' ఎడమచేయి లక్ష్మివైపు చాపుతూ గంభీర కంఠస్వరంతో అన్న ఆనందరావు వాక్కులు.

'మీరీ రోజేకో కొత్తకొత్తగా మాట్లాడుతున్నారు. అసలేమైంది డీ! ఏం జరిగింది, అదృష్టరేఖంటున్నారు, లక్షాధికారినయ్యే జాతకం అంటున్నారు ఓవేళ చిలక ప్రశ్నకు పావులా తగలేసి వచ్చారా ఏమిటి? ఆ పావులా పెడితే పూటకు సరిపడు పావుకేజీ బచ్చలి కూరన్నా వచ్చేది' చిలక ప్రశ్నలు జోస్యాలు జాతకాలు అంటే నమ్మకంలేని లక్ష్మి ఆవేదన.

'ఎందుకే అంత ఇదైపోతావు? నువ్వన్నట్లు చిలకప్రశ్న కాదుగాని, ఓ ప్రముఖ ఆస్ట్రాలిజియర్ దగ్గర చెయ్యిచూపించి తెల్సుకున్నాను'

'చెప్పేవాడు చెప్పినా వినేవాడికి వివేకముండాలంటారు. అసలు చేతి గీతలకు మన జీవితాలకు సంబంధమేమిటండి? తల్లి కడుపులో శిశువు చేతులు ముడుచుకోవడంవల్ల ఏర్పడ్డ ముడుతలు కాలక్రమాన గీతలుగా రూపాంతరం చెందుతున్నాయని చెపుతున్న సైన్సును నమ్మలేని మీలాంటి వాళ్ళందరూ, చేతి గీతలు బ్రహ్మనే దేవుడు గీసినవని, అవి మన భవిష్యత్తును నిర్ణయిస్తాయనే మూఢవిశ్వాసాన్ని వదలట్లేదు. మీరు లక్షాధికారు లెట్లవుతారండి. ఏ వ్యాపారం వెలగబెడుతున్నారని? ఏ లక్ష్మీదేవో దయదలచి, డబ్బులమూట ఇంటిదారు నుండి జారవిడుస్తుందని, పగటి కలలు కంటున్నారా ఏమిటి—' ఏకబిగిన అభినయపూర్వ

★

"మంత్రాలయ శ్రీరాఘవేంద్ర వైభవం" చిత్రంలో రామకృష్ణ.

★

కంగా ఓ చిన్నపాటి ఉపన్యాసాన్నిచ్చింది లక్ష్మి.

పిల్లవాడి పాలడబ్బా తెస్తానని బజారుకెళ్ళిన వారు అసలు సంగతి మరచి చేతిగీతలు చూపించుకొచ్చారా! అట్లాగే (అలాగే) ఓ టీ పొట్లం తెమ్మంటే డబ్బులు లేవన్నారే! చేతులు మూతులు చూపించుకోడానికి డబ్బెక్కడనుండి వచ్చిందో...ఎప్పుడూ లేని ఈ పిచ్చి మీకెక్కడనుంచి వచ్చిందండి. అంతా నా ఖర్మ ఆనందరావు మనస్సును మాటలతో నిలవేసింది లక్ష్మి.

అసలు విషయం చెప్పాలని ఆతృతపడుతూనే వున్నాడు ఆనందరావు సూటిగా చెప్తే భార్య మరీ ఘాటుగా విమర్శిస్తుందనే భయంతో నాన్చసాగాడు.

'పిచ్చిగాదు, చాదస్తంగాదు. నేను చెప్పేది శాస్త్ర వినిపించుకుంటావా? తంబళ్ళోళ్ళు తన చప్పిడేగాని ఎదుట చప్పిడి వినడట' చీకాకుగా అన్నాడు ఆనందరావు.

'ఇప్పుడా సామెతలన్నీ ఎందుకు లెండి... చెప్పదల్చిందేదో నిర్భయంగా సూటిగా చెప్పరాదండి' ఆనందరావు మాట్లాడటానికి పర్మిషన్ ఇచ్చింది లక్ష్మి.

గది కిటికీ గోడకు తన నితంబ యుగ్మాన్ని ఆన్చి, నిలబడి చెప్పసాగాడు ఆనందరావు 'నీవు చెప్పిన పాలడబ్బా తేవడానికే డబ్బల్లే అప్పారావు దగ్గర అప్పుతీసుకొని బజారు కెళ్ళాను రోడ్డుమీద నా మిత్రుడు రామారావు ఎదురయ్యాడు. మొన్న శాంతి లాడ్జిలో దిగిన కేరళ ఆస్ట్రాలజియర్ దగ్గరికి వెళ్ళివస్తున్నాడట. 'జరిగింది జరిగినట్టుగా పొల్లుపోకుండా చెపుతున్నాడురా! మంచిరోజులు, లక్కీ నెంబర్స్, భూతభవిష్యద్వర్తమానాలు క్లియర్‌గా చెపుతున్నాడురా! వీలుంటే నువ్వుకూడా వెళ్ళిరా' అని, ఎట్లా చెపుతున్నాడురా అన్న నా ప్రశ్నకు జవాబు చెప్పాడు.

ఎదురు బొదురు లేని గొఱ్ఱెకోళ్ళలాంటి ఈ బడుగు జీవితానికి - మంచి రోజులంటూ వున్నాయా? ఉంటే ఎప్పుడొస్తాయో, నా భవిష్యత్తు ఎట్లాంటిదో, తెల్సుకుందామనే ఆశతో ఆ ఆస్ట్రాలజియర్ దగ్గరికెళ్ళాను. సుమారు ఓ గంట పరీక్షించిన తర్వాత ఆయనగారి దర్శన భాగ్యం లభించింది. చెప్పటం ఆపాడు ఆనందరావు. ఆగిపోవడానికో కారణముంటూ వుంది. అదేమిటంటే ఆ దర్శించిన జ్యోతిష్యస్వాములకు పది రూపాయల ఫీజు సమర్పించుకొన్నానని చెప్తామా వద్దా! అనే మీమాంసలో పడ్డాడు.

చెప్పే, 'పాలడబ్బా తేకపోగా, పైగా పది రూపాయ లొదిలించుకొచ్చారా'—అంటూ భార్య చీవాట్ల దండకం మొదలేస్తుందేమో

ఎల్లప్పుడూ...
"ఎమరాల్డ్" బనియన్లనే ఉపయోగించండి.

26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188

నన్న భయం ఓ వైపు—'మరి పాలడబ్బా ఎందుకు తేలేదండి?' అని ప్రశ్నిస్తే సమాధానం ఏం చెప్తే బాగుంటుందన్న ఆలోచన మరో వైపు-ఆనందరావును సందిగ్ధావస్థలో పడేసాయి.

ఇంతలోనే ఆనందరావు ఊహించుకున్న డౌట్ భార్య నోటినుండి బయటపడనే పడింది. 'అర్ధాంతరంగా ఆగిపోయారేమిటీ...దర్శించిన ఆ మహానుభావుడికి ఎంత సమర్పించుకున్నారు? ఆ కాలజ్ఞాని మీ అదృష్ట భవిష్యత్తును గురించి విన్నవించిన దేమిటో వివరించండి' పోపుగిన్నెలో కూరముక్కల్నేస్తూ ఎక్కిరింపుగా నొక్కి పలికింది లక్ష్మి.

ఒక్కసారిగా ఆనందరావు మనసులో పురుషత్వం తల ఎగరవేసింది. 'నువ్వేం మగాడివయ్యా! తాళికట్టి తెచ్చుకున్న పెళ్ళాం మాటలకే వణికి చస్తున్నావు ధైర్యంగా చెప్పవలచుకున్న దేమిటో ముక్కుసూటిగా చెప్పు-ఏం తలతీసి మొలేస్తుందా?' అంతరాత్మ ప్రబోధం ఆనందరావుకు కాలర్ లేపుకునేటంత ధైర్యస్థయిర్యాల నిచ్చింది. (సశేషం)

FORM IV (Rules 8)

STATEMENT ABOUT OWNERSHIP OF "KATHANJALI" (Telugu)

As Prescribed in the Registration of Newspaper (Central rules) 1965

1.	Place of publication	- 10 Murugesa Mudali St.. Madras-1
2.	Periodicity	- Monthly
3.	Printer's Name	- G. Kulasekaram
	Nationality	- Indian
	Address	- 47 & 49 Badrian St., Madras-1
4.	Publisher's Name	- A. N. Raghavachar
	Nationality	- Indian
	Address	- 10 Murugera Mudali St., Madras-1
5.	Editor's Name	- A. N. Raghavachar
	Nationality	- Indian
	Address	- 10 Murugesa Mudali St., Madras-1
6.	Name and address of individuals who own the newspaper and Partners of share-holders holding more than one percent of the total capital	A. N. RAGHAVACHAR (Sole Proprietor)

I, A. N. Raghavachar, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

A. N. RAGHAVACHAR
Signature of Publisher.

Date: 5-3-81

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600 001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-600 001.